# దివ్యూత్రీ

విజయలక్ష్మి మురళీధర్

ఏ వెధవ, ఇడియట్, చచ్చువెధవ, దొంగవెధవ, ఆముదం మొహం వీడూనూ.. కొబ్బరిపీచు మొహం వీడూనూ.

అర్ధరాత్రి దాటిపోయినా తన మంచం మధ్యలో నిటారుగా కూర్చుని దుప్పటి నెత్తిమీద ముసుగులా కప్పుకుని చలివేస్తున్నా పట్టించుకోకుండా పక్కమంచంమీద హాయిగా నిద్రపోతున్న తన రూమ్‌మేట్‌ని, వినిపించదులే అనుకుని గట్టిగానే బయటికే తిట్టేసుకుంటున్నాడు తిట్టని తిట్టుతో వరహాల్రావు.

అతని దవడలు బిగుసుకుని వున్నాయి.

పిడికిళ్ళు బిగుసుకుని వున్నాయి.

వేస్తున్న చలికనుకునేరు!

కాదు!

పక్కనే పడుకున్న సూర్యం మీద కచ్చతో అన్ని తిట్లు తిట్టుకొనే బదులు ఓసారి వాడి డొక్కలో పొడిచేద్దామని వుంది.

కానీ ఆ పని చేయలేకపోతున్నాడు

చాతకాక కాదు!

కోరిక లేకకాదు?

చేయలేక, అవును, మనవాడు దొరబాబు. జ్ఞానం వచ్చినప్పటినుంచి ఓసారి మంచం ఎక్కి ముసుగుపెట్టాక అడుగుకిందకి పెట్టే అలవాటు లేదు. అవసరం అంతకంటే లేదు.

దాన్ని బద్ధకం అనుకుంటే పొరపాటు. అతని పుట్టుకే అంతటి భోగభాగ్యాల మధ్య సంభవించింది. అందుకని అతనికి అలవడ్డ ఈ అలవాట్ల గురించి ప్రత్యేకంగా చెప్పుకోనవసరంలేదు.

బయట రూమవతల ఎవరో నడిచి వస్తున్నట్లుగా చప్పుడయింది.

ఠక్కున ఆపేసాడు తన గొంతుని కాదు తిట్లని. ఎందుకొచ్చిన గొడవ వాడేవడో ఈ తిట్లువిని కొట్టుకున్నారనుకుని తమాషా తిలకిద్దామని లేకపోతే సంధి కుదుర్చడానికన్నట్లుగా తలుపు కొట్టాడే అనుకోండి, మన వరహాల్రావు వచ్చినట్టు మంచం దిగాలిగా.

అంతే ఆ అడుగుల సవ్వడి దూరం అవగానే మళ్ళీ మొదలుపెట్టాడు తిట్ల పరంపర.

అబ్బ ఇంతహాయిగా మనిషి ఎదురుగానే వుండగా బయటికి నోటితో తిట్టడం మొదటిసారి కానీ బలేగా అనిపించింది.

అసలు మన వరహాల్రావుకి ఆ సూర్యం మీద ఎందుకంత కోపం?

అవును మరి కోపం కాకపోతే! తమ క్లాసులోకెల్లా అప్సరస అయినటువంటి రమాసుందరి సూర్యానితో మాట్లాడిందీ రోజు.

మరది అన్యాయం కాదూ!

సుందరికోసం కనీసం కన్నెతి తమవైపు చూస్తే బాగుండునని ఒక్కసారి తమతో మాట్లాడితే బాగుండనీ అనుకోని వాడెవడయినా వుంటేవాడో వెధవే అవుతాడు.

అలా ఆ అమ్మాయి ఎటెంన్షన్‌ని సంపాదించాలని గతకొద్ది రోజులుగా వర్రాలావు గట్టిప్రయత్నాలు చేస్తుండగా చిప్పమొహం కాదు వర్రాలావు ఉద్దేశ్యంలో రాచిప్పమొహం సూర్యానితో ఈ రోజు సుందరి మాట్లాడేసిందంటే మన వర్రాలావు ఇంకా ఉరోసుకోకుండా వున్నాడంటే ఆశ్చర్యమే.

అసలు సూర్యం అంటే ఎందుకంత కచ్చ అనుకుంటున్నారేమో!

వర్రాలావు ఉద్దేశ్యంలో సూర్యం ఆ పల్లెటూరి బైతు. పోనీ అలాగే పడుండక వెధవది క్లాసులో ఎప్పుడూ ఫస్టుమార్కు కొట్టేసి వందమెట్లపైన కూర్చుంటున్నాడు ఒళ్ళు మండిపోయేట్లు.

ఓ సుగుణం ఏమిటంటే ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడడు. పుస్తకాల పురుగు అని పేరు తెచ్చుకున్నాడు. చూసినవాళ్ళకి మళ్ళీఓసారి చూద్దాం అనిపించే ఆకారమూ కాదు.

మరి ఓ షోకిల్లారాయుడులా వుండే వర్రాలావుకి తనతో ఏమాత్రం పోటీకాని సూర్యాన్ని చూస్తే ఎందుకంత కచ్చ!

కారణం వుంది మరి.

ఓసారి పరీక్షలముందు అతను చదువుకుంటుండగా వర్రాలావు తమ బృందంతో కలిసి యమ గొడవ చేసాడు లెండి.

అప్పుడు సూర్యం సీరియస్‌గా వీళ్ళ దగ్గరకువచ్చి చూడండి మన తల్లిదండ్రులు బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకుంటామన్న ఆశతో మనని పై చదువులకి ఇలా హాస్టళ్ళలో పెడతారు. కానీ ఇలా గొడవ చేసి వాళ్ళు కష్టపడి పంపే డబ్బుని వృథాగా తగలెట్టడానికి కాదు'' అంటూ ఓ వివేకానందుడిలా ఫోజు పెట్టాడు.

అదేమిటో లోపల కుతకుతావుడికి పోతున్నా పైకేమీ ఎదురుచెప్పలేకపోయాడు వర్రాలావు.

కానీ అప్పటినుంచి నిళ్లోసుకున్న వాళ్ల పొద్దున్నే వికారానికి వాంతులు చేసుకున్నట్లుగా పొద్దున్నే సూర్యం ముఖం చూసేసరికి అదే ఫీలింగ్ కలుగుతోంది.

మరి తప్పదు. రూమ్‌మేట్ అయి కూర్చున్నాడాయె. పొద్దున్న లేవగానే చూడాల్సివస్తుంది.

పైగా తన శత్రువు అయిన సూర్యంతో ఓ అందమైన అమ్మాయి మాట్లాడడమేమిటి? చాలా ఉడుకుమోత్తనంగా వుంది.

అందుకే తీరిగ్గా తిట్టేసుకుంటున్నాడు ఎందుకో అనుమానం వచ్చింది వర్రాలావుకి. అసలే చలికాలం. ఇంకాస్సేపు ఇలాగే కూర్చుంటే బయటకి వెళ్లాల్సిన అవసరం వద్దనుకున్నా వస్తుందని ఆ అవసరం మరి ఎంతటి దొరబాబుకైనా తప్పదు. ఇక లాభం లేదు మంచం దిగడమే కాదు పది రూములవతలవున్న బాత్‌రూమ్‌కి ఎవడు పోతాడు అనుకుని నొప్పెడుతున్న దవడల్ని వత్తుకుంటూ నిద్రకు ఉపక్రమించాడు.

* * *

''యురేకా'' ఓ గావుకేక వేసాడు వర్రాలావు. అనుమానం వచ్చి అటూ ఇటూ చూడగా అందరూ తనవైపే గుర్రుగా చూస్తూ కనిపించారు.

అప్పుడు గుర్తుకొచ్చింది అది రీడింగ్ రూమని. హుషారుగా పైకెత్తిన చేతిని మెల్లిగా దించేసాడు.

అతని పక్కనే వున్న అతని ప్రియమిత్రులు పిచ్చికాని ఎక్కలేదు కదా అనుకుంటూ బిక్కమొహం పెట్టి చూస్తున్నారు.

''ఏరా ఏమయింది'' ఒకడు ధయిర్యం చేసి అడిగాడు. మళ్ళీ ఉత్సాహం వచ్చేసింది వర్రాలావుకి.

''ఏమవడమేమిట్రా ఇలా రండి'' అని వాళ్లిదర్నీ బయటకు లాక్కెళ్ళాడు. ఇదిగో చూడండి అంటూ ఓ తెలుగు వారపత్రికలోని ఓ కాగితాన్ని చూపించాడు.

దాన్ని చూసినవాళ్ళు ''ఆ'' అంటూ నోళ్లు వెళ్లబెట్టారు.

గాఅక్కడ ఆ పేజీలో కలంస్నేహం కోరుకునే వారి అడ్రసులు వున్నాయి.

అందులో సూర్యంది కూడా వుండటమే విశేషం.

''ఇప్పుడు చిక్కాడ్రా చేతికి. వీడిని మూడుచెరువులు నీళ్ళు తాగించాలి— బాగా ఏడిపించాలి''

ఆ పుస్తకాన్ని అలాచక్కా పట్టుకుని మిత్రబృందంతో తన హాస్టల్ రూమ్‌కెళ్ళిపోయాడు.

**కలంస్నేహం అవసరమనుకున్న సూర్యం చీమకుట్టినట్లయినా లేదు కానీ, వర్రాలావు గ్యాంగ్ మటుకు కళ్ళు కాయలు కాచుకుని చూశారు పోస్ట్‌మాన్ కోసం. వీరి తొందరికి తగ్గట్టే పోస్టులో వేసాక ఓ ఆదివారం...**

తీరిగ్గా అందులో రాసుక్కున్న ముక్క ముక్క చదివారు.

ఎమ్.కామ్— చదువు.

అందరితో సఖ్యతగా వుండటం అభిలాష.

హాబీలు— పుస్తకాలు చదవటం, క్రికెట్ వీడిమొహం మండ. ఏదో ఒకసారి ఫీల్డ్ అవతల పడిపోయిన బంతిని ఎత్తుకొచ్చినందుకు క్రికెట్ ఆటగాడినని చెప్పుకున్నాడు.

ప్రకృతి ఆరాధన ప్రకృతి కలిగించిన అవసరాల్ని తీర్చుకోవడం తప్పితే వీడి మొహం ఏనాడైనా కిటికీలోంచి తొంగయినా చూసాడా? ఎప్పుడూ ఆ పుస్తకాలలో తలదూర్చి బట్టీపట్టడం తప్పితే.

మొట్టమొదటి ఉత్తరం మనమే వ్రాయాలిరా కలం కాగితం పెట్టుక్కూర్చున్నారు.

"ఒరేయ్ నీ చేతివ్రాత వాడికి బాగా తెలుసుకదరా"

"అవుమకదూ మనలో ఎవరు రాసినా వాడు గ్రహించేయగలడు మరెలా?"

ఎంత తలబద్దలు కొట్టుకున్నా ఏం చేయాలో అర్థంకాలేదు. అలా ఆలోచిస్తూపోయిన వర్మాలావుకి కాఫీ సప్లైచేయలేక. తలనొప్పి పుదుతుంటే తల పట్టలేక విసిగిపోయిన మిత్రబృందం ఎందుకులేరా వెధవగోల వాడు ఎదురవగానే వాడికలం స్నేహం గురించి వెక్కిరిస్తూ హేళనగా నవ్వేస్తే పోలా ముఖం ఎత్తుకోకుండా అయిపోతుంది" అన్నారు.

"అరేయ్ ఎంత మాటన్నావురా! దొరక్క దొరక్క శత్రువుని ఎదుర్కొనే అవకాశం వస్తే దాన్ని చేజేతులా వదిలేయమంటావా. వర్మాలావు నరాలు బిగుసుకోసాగాయి. తెలుగు సినిమాలో హీరోలాగా అవెక్కడ పుటుక్కున తెగిపోతాయోనని సరేలే నువ్వు చెప్పినట్లే చేద్దాం అన్నారు మిత్రబృందం.

"మరే నువ్వేమనుకోకపోతే మీ అత్తకూతురు సుబ్బలక్ష్మిచేత ఉత్తరాలు రాయిస్తే..." ఎందుకయినా మంచిది హీరో లక్షణాలని చూపిస్తున్నాడు. ఫళ్ళున కొడతాడేమోనని దూరంగా జరుగుతూ జంకుతూ సలహా ఇచ్చాడు దేవేందర్.

అది వినగానే మీదకి వచ్చాడు వర్మాలావు కొట్టడానిక కాదు. అంత చక్కటి అయిడియా ఇచ్చినందుకు చటుక్కున స్నేహితుడిని ముద్దెట్టుకోవడానికి.

సుబ్బలక్ష్మి కొత్తగా చదువుకోవడానికి వచ్చి వుమెన్స్ కాలేజీ లేడిస్ హాస్టల్లో చేరింది. చిన్నప్పటినుంచి వర్మాలావు పెళ్ళాం కిందే పిలవబడుతోంది.

అంతగా వప్పుకోకపోతే పెళ్ళి చేసుకునేది లేదని బెదిరిద్దామనుకున్నాడు.

తిన్నగా సుబ్బలక్ష్మి దగ్గరకి వెళ్ళాడు.

సంగతి విని 'ఛత్ నేను వ్రాయను పొమ్మంది.

"ఉత్తరాలు మేమే వ్రాస్తాం, నువ్వు ఫెయిర్ చెయ్యి అంతే" అన్నాడు వర్మాలావు.

అంతటితో అయిందా ఓ పది కసాటా అయిస్ క్రీమ్‌లూ, ఓ షిఫాన్ చీర ఓ అర డజను సినిమాలు చూపించాక కానీ వప్పుకోలేదు.

అంతే సుబ్బలక్ష్మి వప్పుకున్న ఉత్సాహపు ఊపులో



మొదట ఉత్తరం రాసిపడేశారు.

కలంస్నేహం అవసరమనుకున్న సూర్యం చీమకుట్టినట్లయినా లేదు కానీ, వర్రాలావు గ్యాంగ్ మటుకు కళ్ళు కాయలు కాచుకుని చూశారు పోస్ట్‌మాన్ కోసం. వీరి తొందరకి తగ్గట్టే పోస్టులో వేసాక ఓ ఆదివారం ఓ పబ్లిక్ హాలిడే వచ్చాయి. అది వచ్చేదాకా ఏదో జ్వరం వచ్చినట్లే అనిపించింది వర్రలావుకి.

పోస్టుమాన్ రూమ్‌కి రాగానే కెవ్వుమని కేకేశాడు వర్రాలావు.

ఉత్తరాన్ని అందుకుంటున్న సూర్యం కవర్‌ని కిందికి వదిలేసి 'ఏమయింది వర్రాలావు?'' ఏ తేలో కుట్టిందేమోననుకొని ఆతృతగా దగ్గరకు వస్తూ అడిగాడు.

''అబ్బే ఏం కాలే, ఏం కాలే, నువ్వు ఉత్తరం చదువుకో'' మతిమరుపు వెధవ మళ్ళీ చదువుతాడో లేదో నన్న భయంతో తొందర చేసి తను ఏదో బిజీగా ఉన్నట్లు నటించాడు.

మిత్రామా,

మరి స్నేహం కోసమే కదా మీరు మీ ఎడ్రసునిచ్చింది. అందుకే మీరువద్దనుకున్నా మీరు నాకు మిత్రులే అవుతారు. మీ అభిరుచులు నా అభిరుచులు ఒకటే. తేడా అల్లా నేను ఆడదాన్ని, మీరు మగవారయిపోయారు. అసలింతకీ మీకు అమ్మాయిలతో స్నేహం చేసే ఉద్దేశ్యం ఉందో లేదో తెలుపగలరు.

ఇట్లు
సుబ్బలక్ష్మి
విమెన్స్ హాస్టల్

అని ఉంది.

ఒక్కసారిగా వర్రాలావు చూస్తున్నాడని అనుమానం వచ్చిన సూర్యం వెనక్కి తిరిగాడు. అదే పనిగా సూర్యం హావభావాలని పరీక్షగా చూస్తున్న వర్రాలావు చటుక్కున వేరేవైపుకి తిరిగి ఏదో పని చేసుకోసాగాడు.

ఏది ఏమయితేనేం, ఆ రోజు సూర్యం క్లాసులో అన్యమనస్కంగా ఉండటం లెసన్స్ సరిగ్గా వినకపోవటం వర్రాలావుకి ఎవరో చక్కిలిగింతలు పెట్టిన అనుభూతిని కలిగించింది.

ఆ రోజు రాత్రి క్లాసు పుస్తకంలో ఈ ఉత్తరాన్ని పెట్టుకుని ఓ వంద సార్లయినా చదివుంటాడు సూర్యం.

ఒరేయ్ శుంఠా ఆ ఉత్తరం నిజంగా నిన్ను ఇష్టపడి ఆ అమ్మాయి రాసిందనుకుంటున్నావేమో, నీ గాలి తీసేద్దామని అది రాయించింది నేనేరా పిచ్చిమొహమా అని చెప్పేయాలన్న కోరికని బలవంతంగాఅణచిపెట్టుకున్నాడు వర్రాలావు.

సూర్యం పడుకున్న చాలా సేపటికివరకు వర్రాలావుకి నిద్రపట్టలేదు. సమాధానం ఏమిస్తాడా మళ్ళీ ఏమి జవాబివ్వాలా అన్న ఆలోచనలతో రాత్రంతా గడిచిపోయింది.

ఇది చాలక ఆ రోజు నించీ రోజూ పొద్దున్నోసారి సాయంత్రం ఓసారి సుబ్బులుని కలిసి ఉత్తరం వచ్చిందా అని అడగటం మొదలెట్టాడు.

ఇలా విసిగిస్తే సూర్యంకు అసలు విషయం చెప్పేస్తానని బెదిరించింది సుబ్బలక్ష్మి.

అంతలో సూర్యం నించి మొదట ఉత్తరం వచ్చింది.

సుబ్బలక్ష్మిగారూ,

మనిద్దరి అభిరుచులు కలిసినందుకు చాలా ఆనందంగా ఉంది. ఓ ఆడపిల్ల దగ్గర నుంచి మొదటిసారిగా ఉత్తరం అందుకున్న అనుభూతి ఇంత అద్భుతమని నాకు ఇంతకుముందు తెలీదండీ.

వెధవ శృంగార రసం ఒలికిస్తున్నాడు పళ్ళు పటపటలాడించాడు వర్రాలావు ఉత్తరం చదవటం ఆపి.

'అబ్బబ్బా చదవవోయ్ మనకి కావాల్సిందే అది కదా! వాడినింకా. ఫూల్‌ను చేయవచ్చు' అంటూ తొందర చేసారు మిత్రులు.

నా అభిమాన క్రికెట్ క్రీడాకారులు అంటూ లిస్ట్ రాశాడు. ప్రకృతిని వర్ణిస్తూ ఓ రెండు కవితలు రాసాడు. ఏడవలేకపోయాడు తిలక్ కవితల్ని మక్కీకి మక్కీ కాపీ కొట్టేసి తన స్వంతం అని చెప్పుకుంటున్నాడు.

ఇకముందు తప్పకుండా ఉత్తరాలు రాస్తుండమన్నాడు. కాలేజీ తరపున క్రికెట్ అప్పుడప్పుడు ఆడుతానన్నాడు.

ఆ ఉత్తరం వర్రాలావుకి కావాల్సినంత ఎంటర్‌టెయిన్‌మెంట్ ఇచ్చింది.

మళ్ళీ వెంటనే రిప్లయి రాయించాడు సుబ్బులుతో.

డియర్ సూర్యం,

గవాస్కర్, కపిల్‌దేవ్, బోతమ్ లాంటి వారితో పరిచయానికి నోచుకోని నా దౌర్భాగ్య స్థితికి చింతిస్తూ ఉండేదాన్ని. కాని ఆ కోవకు చెందిన మీతో పరిచయం అవటం నిజంగా నా అదృష్టం. నేనెంత అదృష్టవంతురాలినో! మీకో జోక్ చెప్పనా, మా ఇంటి పక్కన ఓ అవతారం ఉండేవాడు— ఇంత బొజ్జా, ఆయనా, ఆయన క్రికెట్ ఆడుతూ పరుగెడుతుంటే చచ్చేంత నవ్వు వచ్చేది..... అంటూ ముగిసింది ఆ ఉత్తరం.



సమాచారం

''చాలా త్వరగా సమాచారాన్ని అందించేది టెలిగ్రామా టెలిఫోనా?'' టీచర్ అడిగింది.

''పక్కింటోళ్లు'' గబుక్కున జవాబు చెప్పాడు గడుగ్గాయి.

—ఆరెల్ లావణ్య (సికింద్రాబాద్)

అలాంటి ముగింపు కావాలనే ఇచ్చాడు ఎందుకంటే సూర్యనికి ఉండే చిరు బొజ్జ కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది.

సూర్యం మొహం మాడిపోయింది.

ఆ మరసటి రోజు ఉదయమేలేచి బయటికెళ్లాడు సూర్యం.

అలారమ్ చప్పుడుకు లేచిన వర్రాలావ్ సూర్యం వెనకాలే వెళ్ళి చూశాడు. జాగింగ్ చేస్తున్నాడు సూర్యం.

ఆ సంగతి తెలిసిన వర్రాలావు మిత్ర బృందమంతా నవ్వుకున్నారు.

ఓ రెండు రోజుల తరువాతనించీ ఎందుకో ప్రొద్దుట వ్యాయామనికి వెళ్ళటం లేదు సూర్యం. తరువాత తెలిసింది సూర్యం పరిగెడుతుంటే పిచ్చికుక్క వెంట పడిందని.

ఆ తరువాత ఉత్తరంలో మీసాలున్నవారంటే పరమ అసహ్యం అని రాయించాడు.

అంతే వెంటనే మీసం తీసేశాడు సూర్యం.

''అదేమిటోయ్'' అని కావాలనే అడిగాడు వర్రాలావు.

''మొక్కుంది అందుకే తీసేసా'' అన్నాడు సూర్యం.

కాలం గడుస్తున్నకొద్దీ ఉత్తరాలు ప్రేమ లేఖలయ్యాయి.

ఆ ప్రేమ లేఖలు ఉధృతమవుతున్నకొద్దీ సూర్యం రాత్రుళ్ళు నిద్రలేకుండా కలలు కంటూ గడపటం మొదలుపెట్టాడు. చదువు కూడా వెనకబడిపోయింది.

ఒరేయ్ సూరిగా కుదిరిందిరా నీ రోగం అనుకొని పళ్ళు నూరాడు వర్రాలావు.


మైడియర్ సుబ్బులూ,

ఎన్ని రోజుల నించో నిన్ను మీ హాస్టల్‌కి వచ్చి చూద్దామనుకున్నాను. నిన్ను చూడకుండా ఉండలేను. మనిద్దరం ఎప్పుడు కలుసుకోవటం?

సూర్యం

అంటూ దీనంగా రాసిన సూర్యం ఉత్తరానికి వెంటనే సమాధానమిప్పించాడు వర్రాలావు.

డాక్టర్





దీపనృత్యం     చిత్రం: కె.సి.లలిత, నెల్లూరు

నా ప్రియతమా,

నేను కూడా నీలాగే తపించిపోతున్నాను నిన్ను చూడాలని. పసుపురంగు చీరకు నల్ల బార్డరున్న చీర కట్టుకుని ఎల్లుండి సరిగ్గా అయిదు గంటలకి ఇందిరా పార్కుకి వస్తాను. మీరు కూడా నేను గుర్తుపట్టటానికి వీలుగా పసుపు రంగు షర్టు దానికి మ్యాచింగ్ ప్యాంటు వేసుకురండి.

మీ ప్రియాతిప్రియ నేస్తం
సుబ్బలక్ష్మి

* * *

ఆ ఉత్తరం అందుకున్న వెంటనే పిచ్చికుక్కలా తిరిగాడు సూర్యం హాస్టల్లో ఎవరి దగ్గరయినా పసుపు షర్టుందేమోనని.

"పసుపు షర్టు కోసం ఎందుకలా తెగ తిరుగుతున్నావ్ కొంపదీసి తెలుగుదేశంలో చేరుతున్నావా ఏమిటి?" అంటూ గొల్లున నవ్వారు వర్రాలావు బృందం.

అయినా వీళ్ళ నడగటం నాదే తప్పు అంటూ లెంపలేసుకున్నాడు సూర్యం. ఇంక లాభం లేదనుకొని ఆ నెల ఇంటి నుంచి తనకు వచ్చిన డబ్బు తీసుకొని షాపుల మీద పడ్డాడు సూర్యం పసుపు షర్టుకోసం.

సరిగ్గా చిక్కావురా చేతికి అనుకున్నాడు వర్రాలావు.

ఇంకో గంటలో సూర్యం ఇందిరా పార్కుకి వెళతాడు.

బ్లాక్ ప్యాంట్ పసుపు చొక్కా ముఖానికి ఇంత పౌడరువేసుకొని వెడుతున్న సూర్యాన్ని "ఏమోయ్ ఏవైనా పెళ్ళి చూపులా" అంటూ అడిగాడు వర్రాలావు.

మెలికలు తిరిగిపోయాడు సూర్యం.

ఇక వర్రాలావు ప్లాన్ క్లయిమాక్స్‌కి రాబోతుంది.

సూర్యం అటు వెళ్ళీ వెళ్ళగానే సూర్యం సుబ్బులు పేరుమీద రాసిన ఉత్తరాలన్నీ తీసుకొని కారిడార్లోకి వచ్చాడు వర్రాలావు.

అటు ఇటూ తిరుగుతూ మిగతా స్టూడెంట్లనందర్నీ పిలిచారు అతని స్నేహితులు.

వారందరికీ ఆ ఉత్తరాల్ని పెద్దగా చదివి వినిపించి దాని వెనుక కథని అందరికీ వివరించాడు.

అందరూ ఘొల్లుమని నవ్వారు.

"ఏది ఏది" అంటూ ఉత్తరాల్ని తీసుకొని చదివారు. పొట్టలు పట్టుకు మరీ నవ్వారు కొందరు.

నన్ను గేలి చేస్తార్రా సూరిగా, డబ్బుల్ని చొక్కా కొనడానికి ఖర్చు చేసేశావ్ మార్కులు సరిగ్గా తెచ్చుకోలేకపోయావ్ ఈ సెమిస్టరీలో. ఈ రోజు ఇంకొద్ది సేపట్లో నడివీధిలో అందరిముందు ఫూల్‌వు కాబోతున్నావు. నిన్ను బఫూన్‌ను చేసిన ఘనత నాదేరా అంటూ విలన్‌లా నవ్వుకున్నాడు వర్రాలావు.

ఓ ఇరవై మందిని వేసుకొని ఇందిరాపార్కుకు బయలుదేరాడు.

గుబురుగా ఉన్న చెట్ల దగ్గర కూర్చుని ఆ రోజు ఎలాగూ రాని సుబ్బులు కోసం ఎదురు చూస్తున్నాడు సూర్యం పాపం.

తననో పెద్ద ఫూల్‌ని చేయ్యటానికి వర్రాలావు వాళ్ళు పన్ని పన్నాగం పాపం సూర్యనికి తెలీదు.

అతని కంట పడకుండా జాగ్రత్తగా అతను కూర్చున్న చెట్ల పొద వెనుక నక్కారు వర్రాలావు బృందం.

వస్తున్న నవ్వుని ఆపుకున్నారు బలవంతంగా అలా సమయం గడిచిపోతోంది.

ఓ వందసార్లు గడియారం చూసుకున్నాడు సూర్యం.

ఎప్పుడెప్పుడు బయటపడి సూరిగాడిని ఫూల్ చేద్దామా అన్న ఆతృతని బహు ప్రయత్నంమీద అణచుకున్నాడు వర్రాలావు.

ఇంక లాభం లేదు అని ముందడుగు వేయబోయిన వర్రాలావ్ షాక్ తిన్నాడు.

ఓ పసుపురంగు నల్ల బోర్డరున్న చీర సూర్యం వైపు నడిచివస్తోంది.

రావటమేమిటి! "మీరేనా సూర్యం" అని అడిగింది.

"అవునన్నాడు"

సిగ్గుతో మెలికలు తిరిగింది ఆ చీర.

సున్నితంగా ఆమె చేతివెళ్ళనందుకుని సుతారంగా తన పక్కనే కూర్చోబెట్టుకున్నాడు.

ఇద్దరూ తనివి, తీరా ఒకరి కళ్ళలోకి ఒకరు చూసుకుంటున్నారు.

ఏమిటి ఏమవుతోంది? తను ప్లాన్ చేసిన స్క్రీన్‌ప్లేలో ఈ దృశ్యం లేదే?

ఆ పసుపు చీరని గుర్తుపట్టాక గుడ్లు తేలవేశాడు వర్రాలావు.

సుబ్బలక్ష్మి ఇలా ఎలా మారిపోయిందో అర్థంకాని వర్రాలావు ఏం చెయ్యాలో తోచక అలాగే నిలుచుండిపోయాడు.

ఆ సూరిగాడు కాదు తను ఫూల్ అయింది. తన ఫ్రెండ్సు అందరిముందు ఆ పచ్చి నిజాన్ని తెలుసుకొని దాన్ని జీర్ణించుకోలేక కళ్ళు గిరగిరా తిరిగి ఢాం అని క్రింద పడ్డాడు.

---

# అదృష్ట వంతులు

పాలగిరి ఊర్మిళ

"అదృష్టం అంటే చెప్పనా మరి..." "ఊఁ చెప్పు..."

"నడిరోడ్డుమీద ఒక వంద రూపాయల నోటు దొరికిందనుకో దాన్నేమంటారు...?"

"అదృష్టం అంటారు..."

"అలాగే ఆ వందనోటు తీసుకెళ్ళి బ్యాంకులో చిల్లర అడిగితే... అది దొంగ నోటని...పోలీసులకు పట్టిస్తే..."

"దురదృష్టం అంటారు..."




"అయితే నేను దురదృష్టవంతుణ్ణేగా..."

"ఏమో మరి! నేను మాత్రం అదృష్టవంతుణ్ణే..."

"అదెలాగా?..."

నడిరోడ్డుమీద పడ్డ వందనోటు నా పర్సులోదే!... ఆ పర్సును అంతకుముందే బస్టాండులో ఓ జేబుల్లోంచి కొట్టేసిన పర్సులోనిదే ఆ వంద! మరి నేను అదృష్టవంతుణ్ణే..." అన్నాడు మిసాల మల్లేశం.

"అయితే! నేను కూడా అదృష్టవంతుణ్ణే!!"

"అదెలా!"

"పోలీసులు పట్టుకెళ్లి... రః వుళ్లో కూడా దొంగనోట్లు చెలామణీ అవుతున్నాయనే విషయాన్ని మొట్టమొదట సారిగా "క్లూ" యిచ్చినందుకు నన్ను అభినందించారనుకో..." అన్నాడు జక్కుల జగన్నాథం.

"అవును... మరి!" నీవుకూడా అదృష్టవంతుడవే!" *